


శ్రీహరిచక్రవర్తి

"కమ్మర్షియలైజేషన్ అఫ్ వుమన్ ... డౌన్... డౌన్!"

"ఎక్స్ప్లాయిటేషన్ అఫ్ వుమన్...డౌన్...డౌన్!"

"స్త్రీ వ్యాపార వస్తువుకాదు!"

"స్త్రీని వ్యాపార వస్తువుగా ఉపయోగించుకోరాదు!"

"స్త్రీని ప్రచార సాధనంగా ఉపయోగించుకొనే సమాజం సిగ్గుపడాలి... నశించాలి!"

"నవసమాజం రావాలి!... నవ సమాజం కావాలి!"

"మేధావి వర్గం కళ్ళు తెరవాలి... ముందుకు రావాలి!"

సముద్రపు ఘోషలా నినాదాలు వినిపిస్తున్నాయి. ఆ సమయానికి "షాపింగ్ సెంటర్" లో బట్టలు కొంటున్నాను నేను. మా 'విజయభారతి' లోని పిల్లలకు కావలసిన యూనిఫామ్ కోసం వెదుకుతున్నాను. అందుకోసం నేను ఎనభై మైళ్ళు ప్రయాణంచేసి విశాఖపట్టణం వచ్చాను. కాని ఆ నినాదాలు నా చెవిని పడగానే ఎక్కడలేని సంతోషంతో నన్ను నేను మరచిపోయాను. నా పని వదలి బయటికి వచ్చేసాను. షష్టిపూర్తికి చేరువలో వున్న నేను ఆ నినాదాలకోసం బయటికి వచ్చినందుకేమో ఆ ప్రొప్రయిటర్ కొంచెం ఆశ్చర్యపోయినట్టున్నాడు.

అదేదో చాలా పెద్ద ఉద్యమంలా ఉంది. ఆ ఉద్యమం నేనున్న షాపుకి దగ్గరలోనే ఉంది. నాకు అంతా కనిపిస్తూనే ఉంది. ఉప్పొంగే నదీప్రవాహంలా ఉంది అదంతా. అందులో వారందరూ అమ్మాయిలే లాగున్నారు. చూడడానికి యింకా విద్యార్థిదశలోనే ఉన్నట్టుగా ఉంది ఆ నినాదాల ధ్వనిమాత్రం కొన్నివందల పులులు, సింహాలు కలిసి గర్జిస్తున్నట్టుగా ఉంది. ముందునడుస్తున్న అమ్మాయిల చేతుల్లో మరికొన్ని నినాదాలువ్రాసిన అట్టలున్నాయి

"స్త్రీ అంటే సౌందర్యానికి అధిదేవత!"

"స్త్రీ అంటే అనురాగానికి ప్రతిరూపం!"

"స్త్రీ ఒక ప్రేమమూర్తి!"

"స్త్రీ ఒక సౌందర్యమూర్తి!"

"ఆ ప్రేమమూర్తి సంఘంలో గౌరవింపబడాలి"

"ఆ సౌందర్యమూర్తి ఆరాధింపబడాలి"

"స్త్రీని బజారుపాలు చేయరాదు"

"స్త్రీని ప్రచారసాధనంగా, వ్యాపారానికి పరికరంగా ఉపయోగించుకోరాదు!"

ఇంకా ఏవేవో నినాదాలున్నాయి. అన్నీచాలా బాగున్నాయి వారెవరో నాకు తెలియదు. అయినా వారు చేయపూనిన కార్యంమాత్రం మహత్తరమైనదిగా అనిపించింది. వారిని నాహృదయపూర్వకంగా అభినందించాలనిపించింది, వారి వివరాలు తెలుసుకోవాలని మనస్సు ఉవ్విళ్ళూరింది. వారి కేకీడు జరుగబోతుందేమో అని నా అంతరంగం పరితపించింది. నవసమాజనిర్మాణానికి పూనుకున్న ఆయువతరానికి నాకు చేతనైన సహాయం చేయాలనిపించింది.

ఆ ఉద్యమం షాపుకి దగ్గరకావటం, ప్రొప్రయిటర్ నన్ను మరోసారి పిలవటంతో నేను లోనికి వచ్చేసాను.

"ఆ ఉద్యమం ఏమిటండీ!" నాపనికానిస్తూనే మెల్లగా అడిగాను.

"ఉద్యమమూ కాదు!.. పాడూకాదు! చదువు సంధ్యలేక కొవ్వెక్కి ఉండలేక వీధివెంట తిరుగుతున్నారండీ! అసలు వీళ్ళు ఆడపిల్లలు కాదండీ! మగరాయుళ్ళు! మీసాలులేని మగరాయుళ్ళు!... ఎంతటి మగరాయులైతే మాత్రం మంత్రాలకు చింతకాయలు రాలుతాయటండీ!" తనలోని అసహనాన్ని వెళ్ళగ్రక్కేడు అతను.

"అసలువిషయం ఏమిటో చెప్పండి!" అభ్యర్థించాను నేను.

"ఏమిటండీ! వీళ్ళందరూ ఆంధ్రాయూనివర్సిటీలోను, మెడికల్ కాలేజీలోను, యింకా ఈమహానగరంలో ఉన్న కాలేజీలు - స్కూళ్ళలో చదువులు వెలగబెడుతున్న అమ్మాయిలండీ! చూడండి పొగరుబోతుల్లా ఎలా ఉన్నారో! అమ్మా-నాన్నలు పంపించిన డబ్బుతో హాయిగా భోంచేసి, తిన్నది అరక్క. సమాజాన్ని బాగుచేస్తామని బయలు దేరారండీ బాగుచేస్తారు!...సమాజాన్ని బాగా బాగుచేస్తారు."

"తప్పు పనేమి కాదుకదండీ!" మధ్యలో అందుకొన్నాను నేను.

నన్నో వింత మనిషిగా చూశాడు. నా మీదకూడ కోపంవచ్చినా, నన్ను ఎదిరించలేక ముఖం మాడ్చుకున్నాడు క్యాష్ బాక్సునుండి లేచిపోయి షాపులోనే అసహనంగా చిందులు వేయసాగడు. షాపులో పనిచేసే వారిమీద విరుచుకుని పడ్డాడు. ఏవేవో పురమాయిస్తున్నాడు. ఎవరినో తిట్టుకుంటున్నాడు. నాకేదో భయంవేసింది.

ఆ ఉద్యమాన్ని నడిపిస్తున్నది విద్యార్థినులే కావచ్చు, గృహిణులే కావచ్చు. అందులో నాకు నేరం ఏమీ కనిపించలేదు. వయసు మళ్ళిపోయి, కుళ్ళి కంపుకొడుతున్న సమాజాన్ని శ్మశానవాటికకు పంపించి, నవ సమాజాన్ని తీసుకుని రావాలన్న ప్రయత్నం తప్పెలా ఔతుంది? స్వార్థపరుల పిచ్చి చేష్టలకు బలియౌతున్న 'స్త్రీ'కి విముక్తి కలిగించాలని పూనుకుంటే నేరం ఎలా ఔతుంది? మన పవిత్రమైన సంస్కృతిని, సాంప్రదాయాన్ని మరచిపోయి, మానవత్వాన్ని మంటకలుపుకొని, యింటికి విచ్చలవిడిగా ఎగిరి గంతులేస్తూ అదే మన సంస్కృతి, అదే మన సాంప్రదాయం అని భ్రమపడి అగాధంలోనికి పోతున్న సమాజానికి, సరియైన మార్గాన్ని చూపటానికి కృషిచేస్తే అది దోషం ఎలా ఔతుంది? బొడ్డలు బయటపెట్టి, మత్తులో ఎడి, మైకంలో మునిగిపోయి పెద్ద తరంవారు హాయిగా నిద్రిస్తూ ఉంటె, చైతన్య ప్రవంతికి మారు రూపంగా యువతరంవారు ముందుకు వస్తే కండకావరంతో చేసిన కిరాతక క్రీడ ఎలా ఔతుంది?

'సార్! యిదిగోండి బిల్లు. నాలుగునేల ఎనభై

రూపాయలు అరవై పైసలైంది. చెల్లించి వేగంగా వెళ్ళిపోండి సార్!...ఆ పిశాచాలు వచ్చేస్తాయి" ప్రొప్రయిటర్ మాటలతో నాలోని ఆలోచనలు ఆగిపోయాయి. నన్ను అంత తొందర చేయటతో నాకు అనుమానం వచ్చింది. డబ్బుమాత్రం చెల్లించకుండా అది కావాలని, యిది కావాలని కాలం గడిపేస్తున్నాను.

అంతలోనే ఆ ఉద్యమం షాపుముందు ఆగింది. నినాదాలు మిన్నుముట్టాయి దిక్కులు ప్రతిధ్వనించాయి. కాని స్వార్థపరుల బండరాయి గుండెలు మాత్రం కదిలి ఉండవు నినాదాలు చల్లారిన తరువాత ముగ్గురమ్మాయిలు లోనికి వచ్చారు.

"మీరేనా ప్రొప్రయిటర్!" అసలు మనిషినే పిలవేసిందో అమ్మాయి.

అవును! ఏం? ప్రశ్నించాడు అతను.

"ఏమిలేదు...అదిగో దాన్ని తీసివేయండి" సౌమ్యంగా, శాంతంగా చెప్పింది మరో అమ్మాయి.


"లేకపోతే...!"

"ఆ పని మేమే చేయవలసి వస్తుంది. అంతే!" స్పష్టం చేసింది మూడో అమ్మాయి

"అది యివల్ల కాదు! వచ్చినదారి వెంటపోండి. చాలా కొవ్వెక్కి బలిసిపోయారు. ఆ కొవ్వును కరిగించే నాధుడు లేకపోయాడు..."

"ఎందుకైనా మంచిది. మాటలు సరిగ్గా రానీయండి సార్!" ముగ్గురమ్మాయిలూ ఒకేసారి పలికాయి అందులో నాకు కోయిలగానం వినిపించలేదు. దెబ్బతిన్న బెబ్బులి చేసిన ఘీంకారం వినిపించింది. అతనూ ఘర్జించాడు. ఏదో చేయబోయాడు కాని నన్ను చూసి తగ్గిపోయాడు. అతను అన్నమాట

నెరజాణ



— ఈశ్వర్

నాకెంతో బాధకలిగించింది. కనీసం అతనిచేత క్షమాపణఅయినా చెప్పించాలి అతన్ని కొంతసరదనతరువాత విషయం ఏమిటో అడిగాను, అతను చెప్పలేదు.

"రండిసార్! నేను చెప్తాను" నా చేతిని పట్టుకొని ఒక అమ్మాయి బయటికి తీసికొని వచ్చింది. నా వయస్సే అంతటి అభిమానానికి కారణం అయివుండాలనుకొన్నాను మనస్సులో నేను.

ఒక పెద్ద గాజుపెట్టెలో ఆడుగుల అందమైన స్త్రీ విగ్రహం నిలబెట్టి ఉంది. ప్రఖ్యాత చలనచిత్ర కథానాయకుడు రాత్రిసమయంలో ఉపయోగించే గళ్ళ లుంగీ కట్టిఉంది క్రింద. అమ్మాయిలను ఆకర్షించడానికి కాలేజి అబ్బాయిలు కాలరెత్తి తిరగడానికి ఉపయోగపడే టెర్లిన్‌సాక్ వేసిఉంది పైన. అంతటితో ఆగిపోలేదు, భుజంమీద రాజకీయనాయకులు వేసికొనే జరీకండువా వేసిఉంది బిగుతైన స్లాపు నుండి బయటకు పొడుచుకొని వస్తూంది వక్షస్థలం. ఆ ప్రదేశంలో కట్టివున్న బ్రాసరీ మొనలుదేరి ఎద్దుని స్లాపుద్వారా తెల్లగా కనిపిస్తూంది. నేను ఆ విగ్రహాన్ని అంతవరకు చూడనేలేదు. చూసినతరువాత నాకు అసహ్యమేసింది,

"చూశారండిసార్! మేము తీసివేయమంటున్నది దీన్నేసార్!" మరోసారి చెప్పిందామ్మాయి.

"చూడండి సార్! స్త్రీ లుంగీకట్టుకొంటుందా!" స్లాపు వేసుకొంటుందా?

"స్త్రీకి చీర కట్టుకోవటం ఎలాగో సహజంగా తెలుస్తుంది మధ్యన వీళ్ళ సర్పదమేమిటి సార్! ఈ విగ్రహాలు ప్రస్తుతం వస్తున్న క్యాలెండర్ల నిర్వకటనలని మించిపోతున్నాయి సార్!"

"స్త్రీని బజారుపాలు చేయించే వ్యాపారం జరగదా సార్!"

ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం పొంగి పొరలుతూంది. సినిమాని చెప్పను నా కళ్ళముందు క్యాలండర్లు కనిపించసాగాయి

"మీరెప్పుడూ ఆనందంగా, తృప్తిగా ఉండాలంటే 'గోల్డెన్' సిగరెట్లనే త్రాగండి" అంటుంది ఒక సినీతార.

"స్వర్గలోకం చేరుకో దలచినవారు 'సిల్వర్' పక్కనే ఎన్నుకొంటారు" అంటుంది మరో నిషాకనుల నీలవేణి.

"సుతిమెత్తని స్పర్శకి, అందమైన ముఖానికి 'హీరో' బ్లేడ్‌నే వాడండి. హీరో 'ఆఫ్టర్ షేవ్ లోషన్'నే వాడిండి" అంటుంది శరీరంమీద ఎక్కడా రోమాలు లేని ఒక సుందరాంగి అర్ధనగ్నంగా నిల్చొని.

ఇంకా ఏవేవో గుర్తుకు వచ్చాయి. పవిత్ర భారతభూమిలో స్త్రీకి విలువ పోతున్న సమయంలో యువతరంవారు ఉద్యమం లేవదీసినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఆ చైతన్యప్రవంతికి నేనెలా సహాయం చేయాలి అతనికి నేనెలా నచ్చచెప్పాలి? అదే నాకు అర్థం కాలేదు.

"పోనీ దాన్ని తీసివేయించకూడదూ మీరు" మెత్తగా అడిగాను. వెంటనే నామీదకు హూంకరించబోయాడు. కాని నేను కష్టమర్‌ని కావటం చేత. పెద్ద బిజినెస్ పోతుందన్న భయంచేత అంతలోనే ఆగిపోయాడు.

'ఏమిటిసార్! మీరుకూడ అదేమాట అంటున్నారు దాన్ని బొంబాయినుండి తేవటానికి ఎంత ఖర్చయిందో ఎంత శ్రమ అయిందో మీకేం తెలుసు? అది ఉండి ఏంచేసిందిసార్?"

"పోనీ తీసేస్తే ఏంనష్టమొస్తుందిసార్." నేను వేయాలనుకొన్న ప్రశ్న అందులో ఒక అమ్మాయి వేసింది.

నష్టమో కష్టమో మీకేం తెలుస్తుంది మోసేవాడికి నాకు తెలుస్తుందిగాని!" ఏదో వివరించబోయాడు అతను. మామూలుగా చెప్తే అతను వినిపించుకొనేలాలేదు. ఆఖరు అస్త్రం ప్రయోగించక తప్పలేదు

"చూడండి ఆ అమ్మాయిలు యిక్కడ గొడవ చేయటమెందుకు. వారిని పంపించివేయండి ముందు!" అన్నాను నాంచీవాదకంగా.

"వాళ్ళే పోతారుసార్! అరచి అరచి నోళ్ళు నొప్పెట్టి వలగా పోతారు నాకుతెలియదేంటి సార్ ఈ ఆర్భాటం మీరూరుకోండి సార్!"

నేనేం చేస్తానో అని అమ్మాయిల ముఖాలు ఎదురు చూస్తున్నాయి.

"వారు అలా వెళ్ళటానికి వీలులేదనే అంటున్నాను. దాన్ని వెంటనే తీయించి వేయండి." అతనికి అర్థమయ్యేలా స్పష్టంగా చెప్పారు

"థాంక్యూసార్! థ్యాంక్యూ వెరీ మచ్ సార్!" ఆగంతకులు ఒక్కసారి పలికాయి.

"లాభం లేదుసార్! తీయటానికి ఏ మాత్రం వీలుపడదు" అతనికి కోపం వచ్చింది.

"మంచిది! మీ షాపులో కొనడానికి నాకూ ఏ మాత్రం వీలుపడదు" అంటూనే అడుగు వేయబోయాను. అమ్మాయిల ముఖాలు మరింతగా వికసించాయి యజమాని ముఖం మాత్రం నిరాశతో పాలిపోయింది

"సార్! మీరు అలా వెళ్ళిపోతే ఎలాసార్! బిల్లుకూడ వ్రాయటం అయిపోయింది. చాలా పెద్ద బిలుసార్!" లేచి బ్రతిమిలాడాడు.

"చెప్పాను కదండీ! ఆ శని విగ్రహం అక్కడ ఉన్నంతవరకు మీ షాపులో బట్టలు కొనటం జరగదు. ఖర్మకాలి చూడకుండా మీ షాపులోనికి దూరాను. ముందుగా చూసి ఉంటే చచ్చినా వచ్చి ఉండేవాడిని కాదు." అతన్ని విదిలించుకొని మరో అడుగు వేశాను.

"హియర్! హియర్! థాంక్స్‌సార్! థాంక్స్ సార్" ఆగంతుకలలో ఆనందం కట్టలుగా ప్రవహించసాగింది. అతని ముఖం మాత్రం ఓడిపోయిన రాజకీయ నాయకుని ముఖంలా వాడిపోయింది.

"సరే! కాసేయండి సార్! మీ మాటమీద దాన్ని తీసేస్తాను...కాని ఒక్క షరతు..." రాజీకి వచ్చిన అతను ఏ గొంతెమ్మ కోరిక కోరుతాడో అని అనుమానం వేసింది

"ఈ మహానగరంలో ఉన్నవాటినన్నిటినీ తీసి పారేయాలి.' షరతు చెప్పాడు అతను. నవ్వుకున్నాను నేను.

"భూమిలో పాతేస్తాం, గంగలో కలిపేస్తాం,

మంటలో మసి చేస్తాం." ఆవేశంతో అమ్మాయిలు ఒదులు చెప్పారు.

నిన్నటివరకూ స్త్రీ సౌకుమార్యానికి ప్రతిరూపం. నేడు ఆమెకు ఆవేశం అవసరం అయింది నిన్నటి వరకు స్త్రీ నాలుగు గోడల మధ్యన ఉండిపోయిన ఒక ప్రాణి ఈనాడు నడివీధినపడి ఉద్యమం లేవదీయవలసి వచ్చింది నిన్నటివరకు స్త్రీ తన తీయని గొంతుకతో పాట పాడి భర్తని, పిల్లలను నిదుర పుచ్చే అనురాగమూర్తి నేడు స్వార్థపరులను నిద్ర లేపడానికి నినాదాలివ్వవలసి వచ్చింది. నిన్నటి వరకు స్త్రీ తన యింటిని తీర్చి దిద్దుకునే గృహిణి. నేడు ఆ యింటితోపాటు సమాజాన్ని చక్కబెట్టటానికి ముందుకు రావలసి వచ్చింది. నిన్నటివరకు స్త్రీ పురుషుని వెనుక అతని అడుగుజాడల్లో నడిచింది. నేడు తను ముందుకూడ నడవాలనని నిరూపిస్తానంటోంది. నిన్నటివరకు స్త్రీ పురుషుని దురాగతాలను సహించింది, తలవంచింది. నేడు ఆ పురుషుని పిచ్చిచేష్టలు యిక సాగవని చాటి చెపుతూంది.

ఇది నాదృష్టిలో ఎంతో శుభపరిణామం నాకు ఎంతో సంతోషం. నేను కలలుకనేరోజు నడివీధిలో నడిరేయిన ఒంటరిగా స్వేచ్ఛగా, క్షేమంగా నడచి పోగలరోజు త్వరలోనే వస్తే మరిసంతోషిస్తాను.

జాతిరుక్కులు మూడు అడ్డొచ్చి ఎదురుపడితే మూతిముడుచుకొని పారిపోయే పెద్దపులిలా తయారయ్యాను అతను. ప్రజల జీవితాలతో చెలగాటమాడి, పదవులనధిష్ఠించి - కొట్టనింపుకొన్న ఒక ఘరానా రాజకీయ నాయకుడిని, ఒకపౌరుడు నిండు సభలో అతను చేసిన 'ఘనకార్యాలు' ఎత్తిచూపితే చలించిపోతాడా పెద్దమనిషి. అలాగే ఉందాతని పరిస్థితి.

అలాగే లెండి! అన్నీ తియించిపెడ్తాం. మీరేమి కంగారు పడకండి:" అతనికి అభయ హస్తమిచ్చాను అమ్మాయిలను వదిలిపోతున్నాను.

చాలాధన్యవాదాలుసార్! మీరు లేకపోతే యితను మాకు లొంగేవాడుకాదేమో!" మీకు చాలా ఋణపడి ఉంటాం సార్! కృతజ్ఞత వ్యక్తం చేశారు. నాకు కావలసింది అదికాదు "ఫరవాలేదులెండి. కాని ఒక్క సందేహం మీరందరూ అమ్మాయిలే వచ్చారు. అబ్బాయిలు ఎవరూ ముందుకు రాలేదా అమ్మా!" చిన్నగా నవ్వుతూ అడిగాను.

"అబ్బాయిల అవసరం ఉంటుందని మేము అనుకోవటం లేదుసార్! మాకూ ఆ ధైర్యం ఉంది. పైగా మా సమస్య యిది!" ఒక అమ్మాయి జవాబిచ్చింది. ఆమెకు ఆవేశంపాలు కొంచెం ఎక్కువలా ఉంది

'అదిచాలా పొరపాటమ్మా! స్త్రీ కలకాలం ఏకాకిగా ఉండిపోతే మీరన్నది నిజం. కాని అలా జరగటంలేదు. ఒకపురుషునికి అర్ధాంగి ఔతుంది తల్లి ఔతుంది. సోదరి ఔతుంది. తల్లి - చెల్లి. ప్రేయసి - బాంధవి అందరూ స్త్రీలే పురుషుని జీవితంతో పరోక్షంగానో ప్రత్యక్షంగానో పెనవేసుకొని పోతుంది. పురుషుని జీవితంలోనే సగభాగం ఔతుంది యిది ప్రకృతి సహజం కాబట్టి యిది మన అందరి సమస్య. ఏ ఒక్కరికో పరిమితమై లేదు, అర్థమైందా అమ్మా!' నేను వివరించాను. ఈసారి తలవంచుకొంది, తనలోని లోపాన్ని తెలుసుకొని ఉండాలిమరి.

'ఔనండి! మీరు చెప్పినదే నిజం!" మెల్లగా జవాబిచ్చింది

"ఈసారి అబ్బాయిలను కూడ ఆహ్వానిస్తాం!" అందరూ ఏక కంఠంతో పలికారు.

ఆ జవాబు నాకెంతో సంతోషాన్నిచ్చింది. నా హృదయం పులకించిపోయింది. యువతరం ముందుకువస్తే వయసు మళ్ళిపోయినతరం తప్పుకుంటుంది' చైతన్యం ముందుకువస్తే చీకటి తొలగిపోతుంది. నవసమాజం - సమసమాజం వచ్చితీరుతుంది. అది నా విశ్వాసం.

నాకు చాలా సంతోషంగా ఉందమ్మా! మీరు ఏమీ అనుకోకపోతే...మీపేరు కొంచెం చెప్తారా." నోట్ చేసుకొనేందుకు డైరీ తీసికొంటూ అన్నాను.

"తప్పకుండా సార్! మీ ఆశీస్సులు మాకు కావాలి సార్!"

"నా పేరు మాధవీదేవి ఎం. ఎ ఫైనల్‌యియర్ సార్!"

"నా పేరు మేరీ విలియమ్స్. ఎం. ఎస్. సి ఫైనల్ యియర్ సార్!"

"నా పేరు ముంతాజ్. ఎం. బి బి ఎస్ ప్రి. ఫైనల్ సార్!"

"మాలో ఉన్నవారంతా స్టూడెంట్సే సార్...!"

"చాలమ్మా! మిమ్మల్ని యిలా చూస్తుంటే నా కోసం ఆ త్రిమాతలు దిగివచ్చారేమో అన్నట్టుగా ఉంది త్రివేణీ సంగమంలో స్నానంచేసి పవిత్రుడినైనట్టుగా ఉంది. మీ ఉద్యమానికి నా ఆశీస్సులు. ఎప్పుడూ ఉంటాయి.మీలో ఎవరికైనా వీలున్నపుడు నా దగ్గరికి రావచ్చు. యిదిగో నా అడ్రసు" నా విజిటింగ్ కార్డు ఒకటి తీసియిచ్చాను. అదిచూసి ముగ్గురూ అలానే ఉండిపోయారు. ఒక్కక్షణం పాటు అంతటి ఆశ్చర్యానికి కారణమేమిటోమరి!

"మీరు ... మీరు ... డా॥ శ్రీవారి చక్రవర్తి గారా!" ముందుగా తేరుకొని ముంతాజ్ తనలోని సందేహం వెలిబుచ్చింది.

"ఏం అమ్మా! సందేహంగా ఉందా!" చిన్నగా నవ్వుతూ బిల్లు పేచేయసాగాను నేను. నేను కట్టుకొన్న తెల్లనిపంచి, వేసికొన్న తెల్లని లాల్చీ చూసి నన్నొక రాజకీయనుడిగా భావించి ఉండి ఉంటారు.

"లేదు డాక్టర్! ఈవాళ మాకు పండుగరోజు. మీ దర్శన భాగ్యం లభించింది. మీ గురించి మీ "విజయభారతి" గురించి వినటమే కాని చూడలేకపోయాం. మనస్ఫూర్తిగా ఆశీర్వదించండి." ఒక్కసారిగా ముగ్గురు నా పాదాల మీద వాలి పోయారు. సర్వం మరచి పోయినట్లున్నారు. వారిని మెల్లగా లేవనెత్తి నా నిండు హృదయంతో ఆశీర్వదించాను.

"డాక్టర్! యిన్ని బిట్టలు మీ కెందుకు? మీకు అంత మంది పిల్లలున్నారా! భాను, మాధవికి ఐను

# ఓనమాలు

—వడ్డాది సత్యనారాయణమూర్తి

చెక్కిళ్ళపై మోసిన కన్నీటి చుక్క లేరుకొందు
పెదవుల్పై వాడిన అనురాగ గీతి పాడుకొందు
మూగ మనసు బాసలు నా కన్నులతో అద్దుకొందు
పసిపాపడు గురువుగ నే పాఠమ్ములు దిద్దుకొందు
తూరుపు సింధూర రేఖ తిలకముగా ధరియింతును
మానవతా సుఖజీవన మంత్రము నే స్మరియింతును
సమసమాజ పురోగమన పతాకమే ఎగురవేసి
యువజనతో నవకవితా కాహళ్ళిని మ్రోగుతాను-
శోక సంద్రమందు నసే మౌక్తికాల నేరుకొందు
అల్పకాల సుమజీవన సౌఖ్యము నే కోరుకొందు
కర్పూరపు హారతివలె మహనీయుల జీవితాలు
వెలిగిన వెన్నెలలోనే విశ్వగీతి మీటుకొందు..
సామాన్యుని జీవితమే దారిచూపు కరదీపిక
శ్రమమానస నినాదమే శుభాశీస్సుగా తలతును
స్వేదబిందులే పూలుగ శిరస్సుపైన తాలుతును
అవనిపైన వెలుగుతున్న అమరజ్యోతి కొలుతును.

మనకు కనిపిస్తున్నది సెక్సు. మనకు వినిపిస్తున్నది సెక్సు. ప్రతి పుస్తకంమీద సెక్సు. లోన సెక్సు. అంతా సెక్సుమయం. సెక్సు...సెక్సు... ది వైల్డ్ ఎగ్జిబిషన్ ఆఫ్ సెక్సు. ఈ సెక్సు భూతం యువతరాన్ని ఎంత పీడిస్తుందో పెద్దవారు అర్థం చేసికోరు. ఈ మితిమీరిన శృంగారంలో యువతరం ఎంత పతనమైపోతుందో స్వార్థపరులు అర్థం చేసికోరు. భావితరం ఎంతగా నిస్తేజం నిర్వీర్యం కాగలదో ఆలోచించుకోరు. భగవాన్! నాదేశానికి మార్గమేలేదా......! నా ప్రజకు భావిభాగ్యమేదా! మందవమ్మా! కానీయండి. కాని ఒక్కటి శాంతం సహనం అలవరచుకోవాలి. ఆవేశం ఉండాలి కాని తగ్గించుకోవాలి. మీకు తప్పకుండా విజయం చేకూరుతుంది. వెళ్ళిరండి. నేనూ వెళ్ళిపోతాను" ఆఖరిసారిగా ఆశీర్వదించాను నేను.

"అది కాదు డాక్టర్! మా కార్యక్రమం అంతా అయిపోయిం తరువాత సాయంత్రం అయిదు గంటలకు మునిసిపల్ స్టేడియంలో బహిరంగ సభ ఏర్పాటు చేశాము. మా ఉద్యమ లక్ష్యం ప్రజలకు వివరించాలి. మీరుకూడ దానికి రావాలి. మొదటి వక్తగా మీరు మాట్లాడాలి మాకు మీ సందేశం కావాలి". ముగ్గురూ కోరారు. నేను కాదనలేకపోయాను.

సాయంత్రం స్టేడియం జనసమూహంతో నిండిపోయింది. ఉద్యమం వెనుక అంతమంది సానుభూతిపరులు - ముఖ్యంగా స్త్రీలు ఉంటారని నేను అనుకోలేదు. గలాటా ఏమి జరిగే సూచనలు లేకపోయినా పోలీసులూ వచ్చారు. సభకు విక్టోరియా స్త్రీల ఆస్పత్రి సూపరింటెండెంటు డా॥ నళినీజయంతి గారు అధ్యక్షత వహించడం మరింత విశేషం. నాలో చెప్పలేని సంతోషం. అలవికాని ఆనందం. నేను ఎన్నో రోజులుగా కంటున్న కల నిజం కాబోతుంది.

డా॥ నళినీజయంతిగారు నా పేరు పిలవగానే స్టేజిమీదకు వెళ్ళాను. కాని ఆ జనసమూహంచూసి గడగడ వణికిపోయాను. చెమటలు కారిపోయాయి హృదయం ఉద్వేగంతో పరుగులు తీస్తున్నా నోరు మాత్రం కదలటం లేదు. అతి ప్రయత్నంమీద ఎలాగో నోరు విప్పాను.

"నవ సమాజ నిర్మాణానికి కంకణం కట్టుకున్న వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ అందుకు చేయూత నిమ్మని అర్థిస్తున్నాను. నేను ప్రతి స్త్రీకి యిచ్చే సందేశం ఒక్కటే! తన భర్తని ముందు సంస్కరించమని, తన పిల్లలను ముందు చైతన్యవంతులుగా తీర్చి దిద్దమని. మీలోని ప్రతి స్త్రీ తన భర్తలో, తన పిల్లలలో తనలోని చైతన్యం నూరిపోస్తే, మీ ఉద్యమం విజయవంతం అయి తీరుతుంది. ఎట్టి పరిస్థితులలోనూ మీరు నమ్మిన సిద్ధాంతంకోసం వెనుకంజ వేయకూడదు. మీరు నిర్మించదలచుకున్నది నవసమాజం, సమసమాజం. అదే మీ అచంచల లక్ష్యం కావాలి మీ లక్ష్యం కోసం మీసుఖం వదులుకోవలసివస్తే సంతోషంగా సిద్ధపడాలి. మీరు గమ్యం చేరుకున్నంతవరకు దృఢదీక్షతో కృషిని సాగించాలి. అలా చేస్తామని మీలో ప్రతి ఒక్కరూ ఈనాడు ... ఈ సభలోనే ప్రతినపూనాలి" కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. దిక్కులు ప్రతిధ్వనించాయి. నేను క్రిందికి దిగి వచ్చేశాను

ఆ వెంటనే మేరీ, ముంతాజ్, మాధవి ముగ్గురూ స్టేజి మీదకు వచ్చారు. "మా ముందున్న లక్ష్యం నెరవేరేవరకు మేము నిద్రపోము. అందుకు మా జీవితాలనే అంకితమివ్వడానికి సిద్ధంగా ఉన్నాం." ఎంతో ఉద్రేకంతో అన్నారు ముగ్గురూ. సభికులలో దాగిఉన్న ఉద్రేకాన్ని రెచ్చగొట్టారు. కరతాళధ్వనులు మళ్ళీ మిన్నుముట్టాయి.

"స్త్రీ రక్షా ఉద్యమానికీ..." అని ముగ్గురూ అరిచారు.

"జిందాబాద్!" సభనుండి జయజయ నినాదాలు ప్రతిధ్వనించాయి.

"నవభారత నిర్మాతకూ..." మరోసారి అరిచారు.

"జై!... జై!"

నినాదాలు యింకా మ్రోగుతున్నాయి. అంతా చీకటిమయం కావటం స్టేజిమీదకు రాళ్ళుపడటం సభలో అలజడి చెలరేగటం అంతా ఒక్కసారి జరిగిపోయింది. నాకేం అర్థం కాలేదు.

"అమ్మా!" ఒక్క ఆర్తనాదం ఆ రటి గొడవలోను కూడ నాకు వినిపించింది. అది ముంతాజ్ గొంతు! అది నాకు తెలుసు ఆ మరుక్షణంలోనే ఎన్నో ఆర్తనాదాలు వినిపించాయి.

"ముంతాజ్!... మేరీ!... మాధవీ! ఏమైందమ్మా! మీకేమయిందమ్మా!" గట్టిగా అరిచాను నేను. ఆ ఉద్రేకంలో కూర్చున్నవాడిని లేచిపోయాను.

* * *

"చక్రవర్తీ! ఏంటిరా ఒక్కసారే ముగ్గురమ్మాయిలను లా చేస్తున్నావు!"

నన్ను తట్టిలేపి నవ్వుతూ అడిగాడు నా రూమ్మేట్ రాజా. నాకేం అర్థంకాలేదు.

"పోరా పిచ్చివన్నాసీ!" అని మళ్ళీ నిద్రపోవాలని ముసుగువేయబోయాను.

"పోతానుగాని ఎవర్రా ఆ ముంతాజ్... మేరీ, మాధవి .. పోనీ ఆ ముగ్గురిలో ఎవరు బాగుంటార్రా... నీ కెవరంటే చాలాయిష్టం!"

వాడి చిలిపితనం వాడిది. నాకంతాగుర్తుకు వచ్చింది. ముంతాజ్... మేరీ .. మాధవి ఏమయ్యారో!

"అది నీకెలా తెలుసురా రాజా" అనుమానంగా అడిగాను. ముంతాజ్, మేరీ, మాధవిలతో నేను మాట్లాడ్డం రాజా చూడలేదు. అసలు వాడా సమయానికి లేడుకూడ!

"ఓరే! ఫూల్, నువ్వు నాకు చెప్పకపోయినంత మాత్రాన నాకు తెలియదనుకొన్నావా! నీ మనస్సు చెప్పిందిలే. ముంతాజ్... మేరీ ... మాధవీ అని ఒక్కటేగా కలవరిస్తున్నావురా జబ్జిరాయనా! నా తియటి నిద్రని పాడుచేశావు పోనీ గాని వాళ్ళెవరో కాస్త చెప్పరా" అంటూ నేను చెప్పినది వినటానికి బుద్ధిగా కూర్చొన్నాడు రాజా.

నాకు ఒక్కసారి శరీరం జలదరించింది. నేను కన్నది కేవలం కలేనా! నిజం కానే కాదా! విషయం అంతా చెప్పాను రాజాకి విన్న తరువాత పెంకుగా నవ్వేశాడు వాడు.

"ఓరే పిచ్చిరాయనా! నువ్వింకా ఫైనలియర్ వి. మరికొన్నిరోజుల్లో అయిదు సబ్జక్టులను పరీక్షకు కూర్చొంటావు. పంచపాండవుల మధ్యన ద్రౌపతి లాంటిది నీ పరిస్థితి. గండం గడిచి పిండం బయటపడాలి. అంతవరకు నీకు కలలు కనే అర్హత లేదు. అయినా అదేం కలరా బాబూ! అంతమంది అందమైన అమ్మాయిలు వస్తే ఎవరినో ఒక్కరిని దూరంగా...అతిదూరంగా ... ఈ ప్రపంచంలోని మనుషులు రాని...పోని సుస్థలానికి తీసికొనిపోయి హాయిగా డ్యూయెట్లు పాడుకోవాలిగాని యిదేం కలరా! ఛీ ..ఛీ:...లేరా బుజ్జీ యీవాళ థర్డ్ యియర్ చదువుకొని సర్జరీ ప్రొఫెసర్ రమ్మన్నారు. మన ముఖారవిందాలు అక్కడ వార్డులో కనిపించకపోతే నీ నవభారతం ... నీ నవసమాజం అన్నీ మనకు రేపే కనిపిస్తాయి. మనకి షష్ఠ్యన్నానం చేయటానికని యివాళే ఒకకమిటీని వేస్తాడు మన ప్రొఫెసర్ మహాశయులు. 'తమా' లేవబోయాడు. నేను వారించాను. "అదికాదురా. యిది చాలామంచి కలరా. ఈకలే నిజమైతే...' ఏదో చెప్పబోయాను.

"మై డియర్ గ్రేట్ సిటిజన్ ఆఫ్ ఫ్రీడమ్లాండ్ గరూ! కలలు ఏ నాటికి నిజం కావండీ! నీ కలలో నేను అప్పుడే చచ్చాను. అయినా నేను నీ ముందు ఉక్కుపిడుగులా ఉన్నాను. అంతేరా. యిక నీకల అంటావా! అది నిజం కావటానికి మన బడా నాయకులు, మహానా పెద్ద మనుషులు నీలాంటి దద్దమ్మలు కాదురా!" గీతోపదేశం చేశాడు వాడు.

"అంతేనా! నీరసంగా జవాబిచ్చాను నేను.

"మరి! యిలాంటి కల కన్నానని మరెక్కడా చెప్పకు. నీ కేదో పిచ్చి పట్టిందను కొంటారు!" అని కూడ సలహా యిచ్చాడు.

బొనుమరి! నా కల కలగానే ఉండిపోయింది. నేను రేపు కనవలసిన కల ఈ వాళ కన్నాను, నా కల నిజం ఎలాఅవుతుందని.

*

రాజకీయ పరిజ్ఞానానికి ...
వారం వారం
"ఆంధ్ర వాణి"
చదవండి.